# Prime Minister’s visit to Germany, Denmark and France

April 27, 2022

# ప్రధాన మంత్రి జర్మనీ, డెన్మార్క్ మరియు ఫ్రాన్స్ పర్యటన

ఏప్రిల్ 27, 2022

1. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 మే 2-4 తేదీల్లో జర్మనీ, డెన్మార్క్ మరియు ఫ్రాన్స్‌లలో అధికారిక పర్యటన జరపనున్నారు. 2022లో ఇది ప్రధాని చేపడుతున్న మొట్టమొదటి విదేశీ పర్యటన.

2. బెర్లిన్‌లో జర్మనీ ఫెడరల్ ఛాన్సలర్ గౌరవనీయ శ్రీ ఒలాఫ్ స్కోల్జ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు, అలాగే భారత్ జర్మనీ అంతర్-ప్రభుత్వ సంప్రదింపుల (ఐజీసీ) ఆరవ ఎడిషన్‌కు ఇరువురు నేతలు సహాధ్యక్షత వహిస్తారు. ఈ ద్వైవార్షిక ఐజీసీ అనేది ఇరు పక్షాల నుండి పలువురు మంత్రులు కూడా భాగస్వామ్యం వహించే ఒక వినూత్న చర్చా విధానం. ఛాన్సలర్ స్కోల్జ్‌తో ప్రధానికి ఇది మొట్టమొదటి ఐజీసీ, అలాగే 2021 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కొత్త జర్మనీ ప్రభుత్వానికి సంబంధించి ఇటువంటి ప్రభుత్వాల మధ్య జరిగే మొదటి సంప్రదింపులు కూడా ఇవే కావడం గమనార్హం. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మరియు ఛాన్సలర్ స్కోల్జ్ కలిసి ఒక వ్యాపారపరమైన కార్యక్రమంలో కూడా సంయుక్తంగా ప్రసంగించనున్నారు. ప్రధాని జర్మనీలోని భారతీయ కమ్యూనిటీని ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు వారితో సంభాషిస్తారు.

3. 2021లో, భారత్ మరియు జర్మనీ తమ దౌత్య సంబంధాలకు 70వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నాయి అలాగే 2000 సంవత్సరం నుండి వ్యూహాత్మక భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. విస్తృత స్థాయి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడానికి మరియు మరింత తీవ్రతరం చేయడానికి అలాగే పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై ఇరు ప్రభుత్వాలు తమ అభిప్రాయాలను పంచుకోవడానికి ఇది ఒక అవకాశాన్ని అందించనుంది.

4. డెన్మార్క్ ప్రధాని గౌరవనీయ Ms. మెటే ఫ్రెడెరిక్సన్ ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి ఆ తర్వాత అధికారిక పర్యటన నిమిత్తం కోపెన్‌హాగన్‌కు వెళ్తారు. డెన్మార్క్ నిర్వహిస్తున్న 2వ భారత్-నార్డిక్ సదస్సులో కూడా ఆయన పాల్గొంటారు.

5. ఈ పర్యటనకు సంబంధించి ద్వైపాక్షిక కార్యక్రమంలో పీఎం ఫ్రెడెరిక్సన్‌తో చర్చలు జరపడంతో పాటు గౌరవనీయ క్వీన్ మార్గరెట్ IIతో పరిచయ కార్యక్రమం కూడా ఉంటుంది. పర్యావరణహిత వ్యూహాత్మక భాగస్వామ్యం అనేది భారత్ మరియు డెన్మార్క్ మధ్య ఏర్పాటు చేయబడిన మొట్టమొదటి కార్యక్రమం. దీని పురోగతిని సమీక్షించడానికి ఈ పర్యటన ఇరు పక్షాలకు ఒక అవకాశాన్ని కల్పిస్తుంది, అలాగే మన బహుముఖ సహకారాన్ని మరింత విస్తరించుకోవడానికి మార్గాలను పరిశీలిస్తుంది. పర్యటన సందర్భంగా, ప్రధాని భారత్-డెన్మార్క్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొంటారు అలాగే ప్రవాస భారతీయ సభ్యులను ఉద్దేశించి కూడా ప్రసంగిస్తారు.

6. 2వ భారత్-నార్డిక్ సదస్సు సందర్భంగా ప్రధాన మంత్రి ఇతర నార్డిక్ నాయకులైన ఐస్‌లాండ్ ప్రధాని కాట్రిన్ జాకోబ్స్ డాటిర్, నార్వే ప్రధాని జోనాస్ గాహర్ స్టోర్, స్వీడన్ ప్రధాని మాగ్డలేనా ఆండర్సన్ మరియు ఫిన్‌లాండ్ ప్రధాని సనా మారిన్‌తో కూడా సంభాషిస్తారు. మహమ్మారి తదనంతర ఆర్థిక రికవరీ, వాతావరణ మార్పు (క్లైమేట్ ఛేంజ్), నవకల్పన మరియు సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, ప్రస్తుతం నెలకొన్న ప్రపంచ భద్రతా పరిణామాలు అలాగే ఆర్కిటిక్ ప్రాంతంలో భారత్-నార్డిక్ సహకారం వంటి అంశాలపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. మొట్టమొదటి భారత్-నార్డిక్ సదస్సు 2018లో స్టాక్‌హోమ్‌లో జరిగింది.

7. 2022 మే 4న ప్రధాని తన తిరుగు ప్రయాణంలో, పారిస్‌లో కొద్దిసేపు ఆగి, ఫ్రాన్స్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ ఇమాన్యుయేల్ మాక్రాన్‌ను కలుస్తారు. భారత్ మరియు ఫ్రాన్స్ ఈ ఏడాది తమ దౌత్య సంబంధాలకు 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాయి అలాగే ఇరువురు నాయకుల భేటీ అనేది వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించి ప్రతిష్టాత్మక ఎజెండాను రూపొందించేందుకు దోహదం చేస్తుంది.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 27, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.